# రెవెన్యూ శాఖలో దళారి వ్యవస్థ రాజ్యమేలుతుంది..!

: రైతులను జలగల్లా పీడిస్తున్నారు.. : పనుల కోసం వచ్చే రైతులను ఫీసుల చుట్టూ తిప్పుకోవద్దు.. : టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి

**పెద్దకడబూరు, జూన్ 20, ప్రభాతవార్త ;**




తాసిల్దార్ కార్యాలయంలో దళారి వ్యవస్థ రాజ్యమేలుతుందని అమాయక రైతులను ఆసరాగా చేసుకుని అధికారులతో పనులు చేపిస్తామని దళారులు రైతులను జలగల్లా పీడిస్తున్నారని ఇకనుంచి రెవెన్యూ అధికారులు నేరుగా వచ్చే రైతులకు మాత్రమే పనులు చేయాలని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి అన్నారు శుక్రవారం తాసిల్దార్ గీత ప్రియదర్శిని ఆధ్వర్యంలో రెవిన్యూ డే వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నరవ రమాకాంత్ రెడ్డి హాజరయ్యారు వేడుకలు సందర్భంగా కార్యాలయంలో బాగా పని చేసే ఉద్యోగులకు ప్రశంస పత్రాలను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ శాఖ ఎంతో పురాతనమైనదని నాటి నుండి నేటి వరకు ప్రజలకు ఎన్నో సేవలు అందిస్తుందని ఈ శాఖ ప్రజలకు గుండెకాయ లాంటిదని ఈ శాఖతో ప్రజలకు ఎన్నో పనులు ముడిపడి ఉన్నాయన్నారు ఇలాంటి శాఖలో దళారి వ్యవస్థ రాజ్యమేలుతుండడం బాధాకరమన్నారు రైతులు తమ పనులు చేయించుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారని దళారీల ద్వారా వెళితే తొందరగా పనులు చేస్తారన్న విమర్శలు వినిపిస్తున్నాయని దళారీ వ్యవస్థను ఎట్టి పరిస్థితిలో ప్రోత్సహించవద్దని తాసిల్దార్ ను కోరారు ఇతర గ్రామాల నుండి పనుల కోసం వచ్చే రైతులను దళారులు టార్గెట్ చేసుకొని మీకు అధికారులతో మాట్లాడి పనులు చేపిస్తామని చెప్పి వారితో వేలాది రూపాయలు వసూలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు తమ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఇంట్లోనే అధికారుల సంతకాలు రబ్బర్ సీలు స్టాంపులు పెట్టుకొని ఇష్టానుసారంగా ప్రజలను మభ్యపెట్టి పనులు చేసి కోట్లాది రూపాయలకు పడగలెత్తారన్నారు దీనివల్ల మండలానికి చెడ్డ పేరు వస్తుందని ఎవరు కూడా దళారులను అడ్డుపెట్టుకొని పనులు చేసుకోవద్దని ప్రజలను కోరారు తాసిల్దార్ కార్యాలయంలో కూడా కొంతమంది అధికారులు రైతులకు సకాలంలో పనులు చేయకుండా ఆఫీసర్ చుట్టూ తిప్పుకుంటూ వేధిస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని అలాంటి అధికారులు ఇప్పటికైనా పని తీరు మార్చుకొని రైతులకు ప్రజలకు నిస్వార్ధంగా పనులు చేసి రెవెన్యూ శాఖ గౌరవాన్ని పెంచాలన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ ఐ జెర్మియా ఆదాం జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు వివిధ గ్రామాల వీఆర్వోలు సర్వేర్లు కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు

## ఎట్టకేలకు దిగివచ్చిన పాణ్యం సిమెంట్ యాజమాన్యం

**(మొదటి పేజీ తరువాయి ) :** అలాగే ఫ్యాక్టరీని పునఃప్రారంభించి అవసరమైన కార్మికుల స్థానంలో స్థానికులచే అవకాశం కల్పించి ఉపాధి కల్పిస్తామని హామి ఇచ్చారు. మొదటగా 13 మంది కార్మికులకు 23న ఒక్కొక్కరికి రూ.2 లక్షల చొప్పున నగదును అందిస్తామని అలాగే పదవీ విరమణ చెందిన వారికి ఇతర పాత బకాయిలు చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని హామి ఇవ్వడంతో కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం కార్మిక నాయకులు మోజేష్, రామసుబ్బయ్య, శ్రీనివాసులు, వెంకటసుబ్బయ్య, తదితరులు మాట్లాడుతూ తమ సమస్యను పరిష్కరించడానికి ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి చేసిన కృషికి కృతజ్ఞతలు తెలిపారు. అలామే మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మకు తమ దీక్షలు జరిగినన్ని రోజులు తమకు మద్దతుగా నిలిచిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కోట్ల కుటుంబానికి కార్మిక కుటుంబాలు కృతజ్ఞతలు తెలియజేశాయి. అయా కార్యక్రమాల్లో టిడిపి నాయకులు యల్ల నాగయ్య, వర్ధన్‌రెడ్డి, రాఘవరెడ్డి, భీమేశ్వర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సుభాన్, రాముడు, న్యాయవాది భాస్కర్‌రెడ్డి, ఎరుకల చెరువు శివ, పలువురు కార్మిక కుటుంబాల సభ్యులు కార్మిక నాయకులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బ(రి)డి తెగింపు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** సుప్రీంకోర్టు ఆదేశాలను లెక్కచేయనట్లే. దీనిపై తీవ్రమైన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. స్కూల్ అనుమతులను రద్దు చేస్తారు. అయితే పేదల సీట్లవిషయంలో అధికారులు, ప్రైవేటు/కార్పొరేట్ల స్కూళ్లను బతిమాలాడుకోవాల్సి వస్తుంది. సుప్రీంకోర్టు ఆదేశాలున్నా కనీసం పట్టించుకోవడం లేదు. మాకేంటని అనేలా వారి తీరు ఉంది. పాఠశాలల యాజమాన్యాలు రకరకాల కారణాలు చూపుతూ విద్యాశాఖకు లేఖలుసమర్పించి సీట్లను ఎగ్గొట్టే పనిలో పడ్డాయనే విమర్శలు ఉన్నాయి. వివరాలు గోప్యం:దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పేదలకు తప్పనిసరిగా విద్యాహక్కు చట్టం ద్వారా ప్రైవేటు పాఠశాలల్లో 25శాతం అడ్మిషన్లు ఇవ్వాలి. ఆర్టీఈ ద్వారా కొన్నేళ్లుగా ప్రైవేటు పాఠశాలల్లో అడ్మిషన్ల ప్రక్రియను పాఠశాల విద్యాశాఖ చేపడుతున్నా. .వాటి వివరాలను మాత్రం గోప్యంగా ఉంచుతుంది. ఏటా అడ్మిషన్ల సమయంలో హడావిడిచేసి విద్యాశాఖ అడ్మిషన్ల ప్రక్రియ పూర్తయిన తర్వాత జిల్లాల వారీగా ఏయే పాఠశాలలో ఎన్ని అడ్మిషన్లు కల్పించారనే వివరాలను మాత్రం వెల్లడించడం లేదు. ఇప్పటివరకు ఆర్టీఈ ద్వారా కల్పించిన వివరాలు కూడ విద్యాశాఖ బయటపెట్టలేదు. ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలల ఒత్తిడితోనే వివరాలు బయటపెట్టడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా కొన్ని ప్రైవేటు పాఠశాలలకు షోకాజ్ నోటీసులు జారీ చేశామని చెబుతున్నారే తప్ప వాటి వివరాలను కూడ తెలపడం లేదు. ఉచితమని లాగేస్తున్నారు:చట్టప్రకారం ఒకటో తరగతిలో ఉచితంగా ప్రవేశం కల్పిస్తే పదోతరగతివరకు వెసులుబాటు ఉంటుంది. ఇవాళ ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో చూస్తే ఒకటో తరగతికి రూ.వేలు లాగేస్తున్నారు. వాస్తవంగా లెక్కలు వేస్తే పాక్షిక ఉచితమనే విషయం బోధపడుతుంది. బస్సు, పుస్తకాలు, యూనిఫాం, షూ, టై, బెల్టు, బిల్డింగ్ ఫండ్, స్పెషల్ ఫీజు,ఐఐటి, నీట్ ఇలా రకరకాల బాదుడు మామూలే. ఈ డబ్బును ఆయా తల్లిదండ్రులు చెల్లించాల్సిందే. కేవలం ట్యూషన్ ఫీజుల్లో మాత్రమే ఉచితం కాదు గాని రాయితీ ఇస్తున్నారు. అయినప్పటికి ఆర్టీఈ ప్రకారం అడ్మిషన్లు అనగానే యాజమాన్యాలు ఒకింత అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. కఠినచర్యలు తీసుకునే అవకాశం విద్యాశాఖ అధికారులకు ఉన్నా ఈ అధికారాన్ని కాగితంపై పెట్టకపోవడంపై ఆరోపణలు వినిపిస్తున్నాయి. విద్యార్థి సంఘాల నాయకులపైన దాడులా? విద్యను వ్యాపారం చేస్తే అది నేరం అని ఇటీవల వచ్చిన భరత్ అను నేను సినిమాలో సిఎం పాత్ర పోషించిన సినీ హీరో మహేష్‌బాబు డైలాగ్ బాగానే గుర్తుంది. అది నిజమే .కానీ ప్రస్తుతం విద్య అనేది అతిపెద్దవ్యాపారం. విద్యాసంస్థలు వ్యాపార దుకాణాలుగా మారాయి. ప్రభుత్వం వద్ద నుంచి రూ.1000, 1,500వరకు కొనుగోలు చేసి విద్యార్థులకు మాత్రం వేల రూపాయలకు విక్రయిస్తున్నారు. వేలల్లో ఫీజులు గుంజుతూ మరోవైపు పుస్తకాల వ్యాపారం కూడ చేస్తూ అందిన కాడికి దోచుకుంటున్న తీరుపై విద్యార్థి సంఘాల నాయకులు రాష్ట్రవ్యాప్తంగా కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీ అరికట్టాలని ఎఐఎస్ఎఫ్ కళాశాల వద్ద శాంతియుతగా ఆందోళన చేస్తున్న ఎఐఎస్ఎఫ్ నాయకులపై విద్యాసంస్థలు దాడి చేయించే స్థాయికి దిగజారిపోయింది అంటే దోపిడీ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఫీజుల దోపిడీ అరికట్టమని అడిగితే విద్యార్థినాయకులపై దాడులు చేయడం సిగ్గుచేటు అంటూ విద్యార్థి సంఘాల నాయకులు మండిపడుతున్నారు.

## గోనెగండ్ల మండల టీడీపీ గ్రామ అధ్యక్షుల ఎన్నిక ఏకగ్రీవం

**గోనెగండ్ల, జూన్, 20, ప్రభాతవార్త :**




గోనెగండ్ల మండలంలోని పలు గ్రామాలకు టీడీపీ గ్రామ అధ్యక్షులను స్థానిక ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి ఎకగ్రీవంగా ఎన్నిక చేశారు.గోనెగండ్ల పట్టణ అధ్యక్షుడిగా హోటల్ రహంతుల్లా,ఒంటెడుదిన్నె గ్రామ అధ్యక్షుడిగా రమేష్ ఆచారి, హెచ్ కైరవాడి అధ్యక్షుడిగా గురునాథరెడ్డి, పెద్దనేలటూరు అధ్యక్షుడిగా సోమన్న, చిన్ననేలటూరు అధ్యక్షుడిగా హరికృష్ణ, గాజులదిన్నె అధ్యక్షుడిగా చంద్ర, కులుమాల అధ్యక్షుడిగా మోహన్‌రెడ్డి, బైలుప్పల అధ్యక్షుడిగా సత్యన్న, ఐరన్‌బండ అధ్యక్షుడిగా గొల్ల చంద్ర, అగ్రహారం అధ్యక్షుడిగా సుభాషన్‌రెడ్డిలు ఎన్నికయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో పార్టీ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ఎన్నికైన అధ్యక్షులు ఎమ్మెల్యే బీవీకు కృతజ్ఞతలు తెలిపారు.

## చాగలమర్రిలో ఘనంగా రెవెన్యూడే వేడుకలు

**చాగలమర్రి, జూన్ 20, ప్రభాతవార్త**




భారతదేశంలో 1786లో తొలిసారిగా బోర్డ్ ఆఫ్ రెవెన్యూ ఆవిర్భావం పురస్కరించుకుని ఏటా జూన్ 20న జరుపుకునే రెవెన్యూ దినోత్సవాన్ని శుక్రవారం చాగలమర్రి పట్టణంలోని తహశీల్దారు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు విజయకుమార్ మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు రెవెన్యూ ఉద్యోగులు సరిహద్దులో సైనికుని వలె అలుపెరుగని సేవలను ప్రజలకు అందిస్తున్నారన్నారు. ఎన్నికలు, ప్రకృతి వైపరీత్యాలు, తదితర కీలకఅంశాల్లో రెవెన్యూశాఖ ప్రాముఖ్యత చాలా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పార్లమెంటరీ బిసిసెల్ స్పోక్‌పర్సన్ సల్లానాగరాజు, ఆర్ఐ సత్తార్, కార్యాలయ సిబ్బంది, విఆర్ఓలు, సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు.

## గుంతకందాల గ్రామానికి సర్వేర్‌ను నియమించాలి

-రాయలసీమ విద్యార్థి యువజన సంఘాలు



**వెలుగోడు, జూన్ 20, ప్రభాతవార్తః**

మండలంలోని గుంతకందాల గ్రామానికి సర్వేరు నియమించాలని జాయింట్ ఎల్‌పిఎంలను రద్దుచేయాలని శుక్రవారం వెలుగోడు తహశీల్దార్ కార్యాలయం నందు రాయలసీమ యువజన సంఘం జేసీసీ జిల్లా ఉపాధ్యక్షులు శివశంకర్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం తహశీల్దార్ శ్రీనివాసులకు వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న తల్లికి వందనం పథకం లబ్దిదారుల ఎంపికలో గత ప్రభుత్వం నిర్వహించిన రీ సర్వే శాపంగా మారిందని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో నిర్వహించిన రీ సర్వే కారణంగా చాల మందికి జాయింట్ ఎల్‌పిఎంలు నమోదు అయ్యాయన్నారు. జాయింట్ ఎల్‌పిఎం అనగా ఉదాహరణకు రైతుకు రెండు ఎకరాల భూమి ఉంటే మరియొకరి భూమి కూడ ఆ రెండు ఎకరాలకు జాయింట్‌గా చేరి అధిక పొలం ఉన్నట్లు నమోదు అవుతుందన్నారు. ఈ పొరపాట్ల వల్ల నిజమైన అబ్దిదారులకు అందాల్సిన తల్లికి వందనం పథకం మెట్టపొలం 10 ఎకరాలకంటే ఎక్కువగా ఉందని, మగాణి పొలం ఐదు ఎకరాలకంటే ఎక్కువగా ఉందని వారు ఈపథకానికి అనర్హులుగా ప్రభుత్వం ప్రకటించిందని అయితే టిడిపి ప్రభుత్వం ఎన్నికల హామిలో జాయింట్ ఎల్‌పిఎం సమస్యను పరిష్కరిస్తామని హామి ఇవ్వడం జరిగిందని ఇప్పుడు టిడిపి ప్రభుత్వం గత ప్రభుత్వం నిర్వహించిన రీసర్వే అధారంగా లబ్దిదారుల ఎంపికచేయడం విడ్డూరంగా ఉందన్నారు. తక్షణమే జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ప్రధానంగా గుంతకందాల గ్రామానికి సర్వేర్‌ను నియమించి జిల్లా వ్యాప్తంగా ఉన్న జాయింట్ ఎల్‌పిఎంలో సమస్యను పరిష్కరించాలని అనర్హులుగా ఉన్నలబ్దిదారులను అర్హులుగా చేర్చేవిధంగా ప్రయత్నాలుచేయాలని కోరారు. ఈకార్యక్రమంలో వి నాగరాజు, వి పెద్ద రాములు, శివలింగం, లక్ష్మిదేవి, లత, రామకృష్ణా శ్రీకాంత్, పెద్దబాబు, రాజ, లక్ష్మీ పాల్గొన్నారు.

## కర్నూలు నగరానికి సమ్మర్‌స్టోరేజ్ ట్యాంకు నిర్మించాలి

-భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు కె.జగన్నాథం

**కర్నూలు, జూన్ 20, ప్రభాతవార్త ప్రతినిధి:**



కర్నూలు నగరానికి తాగునీటిసమస్య రాకుండ ఉండాలంటే మరో సమ్మర్‌స్టోరేజ్ ట్యాంకును నిర్మించాలని ఎపి భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు, ఎపి రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాథం సూచించారు. కర్నూలు నగరంలో భారత కమ్యూనిస్టు పార్టీశాఖ మహాసభలు సమావేశాలు నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీరామచంద్రనగర్‌లో సీనియర్ నాయకులు గిడ్డయ్య ఆచారి శుక్రవారం జెండావిష్కరణ చేశారు. అనంతరం గుత్తిపెట్రోలు బంకు ఫ్లైవర్ బ్రిడ్జి వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ బహిరంగసభను నిర్వహించారు. ఈ సభకు నగర సహాయకార్యదర్శి దంబోళం శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కె.జగన్నాథం మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం నల్లధనం తీసుకువచ్చి ప్రజల ఖాతాలో రూ.15వేలు వేస్తామని చెప్పి చిల్లిగవ్వ వెయ్యలేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గుండ్రేవుల ప్రాజెక్టును గుర్తుతెచ్చుకోవడంతో పాటు వేదవతి ప్రాజెక్టుకు నిధులు కేటాయించి త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుని కర్నూలుకు శాశ్వతంగా నీటిసమస్యను పరిష్కరించాలని సూచించారు. కర్నూలు నగరంలో హంద్రీనదికీ ప్రహరీగోడ నిర్మించాలని,రిజిష్టరు కార్యాలయం నుంచి హ్యాంగోట్ హోటల్‌వరకు ఇరువైపుల సర్వీస్‌రోడ్డుకు దీపాలు ఏర్పాటుచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి చింతలమహేష్, నగరకార్యవర్గ సభ్యులు నాగరాజు, ఎఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న, రామాంజనేయులు, ప్రసాద్, సూరి, మదార్‌వలి, గౌడ్, చిట్టెమ్మ, అరుణ, బాబయ్య, రాముడు, తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సమస్యల పరిష్కారానికి చర్యలు

– తహసీల్దార్ లక్ష్మీనారాయణ

**హాలహర్వి, జూన్20, ప్రభాతవార్త;**




మండలంలోని ఆయా గ్రామాల్లో రెవెన్యూశాఖ సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ లక్ష్మీనారాయణ అన్నారు. రెవెన్యూ డే సందర్భంగా శుక్రవారం మండలంలోని గూళ్యం గ్రామంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా రైతులు భూ సమస్యలు ఏవైనా ఉంటే తమదృష్టికి తీసుకురావాలని కోరారు. అలాగే గ్రామాల్లో రేషన్‌కార్డులు, ఇంటి స్థలాలు మంజూరు చేస్తామని తెలిపారు. ఆయకట్టు భూములు ఉన్న రైతులు సాగునీటి పన్ను చెల్లించాలన్నారు. ఈ సమావేశంలో ఆర్‌ఎస్ డీటీ బ్రహ్మయ్య, మండల సర్వేయర్ మంజులభార్గవి, వీఆర్వోలు రాఘవేంద్రస్వామి, లింగన్న, వీరేష్, ఈరప్ప తదితరులు పాల్గొన్నారు.

## అలంపూర్ పుణ్యక్షేత్రానికి ఆర్టసీ బస్ సర్వీస్



**నందికొట్కూరు, జూన్ 20, ప్రభాతవార్త:** మహా పుణ్యక్షేత్రమైన అలంపూర్‌కు నందికొట్కూరు ఆర్టీసీ డిపో నుండి వయా బ్రాహ్మణకొట్కూరు, కోళ్ళబావాపురం, పూడూరు మీదుగా ఒక పల్లెవెలుగు సీర్వీస్‌ను నడుపుతున్నట్లు డిపో మేనేజర్ నాగరాజు తెలిపారు.శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు జోగులాంబదేవి అమ్మవారిని భక్తులు దర్శించుకునేందుకు మరియు షాషా వలి దర్గాను దర్శించుకునే ప్రయాణికుల సౌకర్యార్థం ప్రతి ఆదివారం, మంగళవారం, శుక్రవారం రోజులలో బస్సు సౌకర్యం ఏర్పాటు చేయబడిందని, ఉదయం 6గంటల నుండి రాత్రి 8 గంటల వవరకు ఆపరేట్ చేయబడుతుందని మేనేజర్ తెలిపారు. ఇందుకు సంబంధించి టిక్కెట్ ధర రూ.30లు మాత్రమే అని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆర్టీసీ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన తెలిపారు.

## కూటమి ప్రభుత్వం పని గంటలను పెంచడం తగదు

– ప్రజా సంఘాల నాయకులు

**ఆదోనిలీగల్, జూన్20, ప్రభాతవార్త;**



కూటమి ప్రభుత్వం పని గంటల పెంపుకు వ్యతిరేకంగా శుక్రవారం సీఐటీయూ కార్యదర్శి గోపాల్, ఏఐటీయూసీ కార్యదర్శి యంకన్న, ఆధ్వర్యంలో ఆదోని పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. స్థానిక మున్సిపల్ మైదానం నుంచి ర్యాలీ ప్రారంభమై పొట్టి శ్రీరాములు విగ్రహం వద్దకు చేరుకుంది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఈరన్న, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బాబు, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి వెంకప్ప మాట్లాడూత టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఉద్యోగులు, కార్మికుల పని గంటల పెంపుని వ్యతిరేకించాలన్నారు. ఉద్యోగులు, కార్మికులు ప్రతిరోజూ పది గంటలపాటు పని చేయాలని క్యాబినేట్‌లో తీర్మానిస్తూ జీవో జారీ చేయడం తగదన్నారు. రోజుకు 24 గంటల్లో 8 గంటలు పని, 8 గంటలు నిద్ర అవసరం అని ప్రపంచవ్యాప్తంగా కార్మికులు పోరాడి సాధించుకున్నారన్నారు. పని గంటల పెంపును కూటమి ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. లేబర్ కోడ్‌ను వ్యతిరేకించాలని జూలై 9వ తేదీన దేశవ్యాప్తంగా చేపట్టే సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామాంజనేయులు, నాగరాజు, హుసేని, షేక్షావలి, నారాయణ, మల్లికార్జున, మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి

: ఎండి హళ్లి సర్పంచ్ సుధాకర్

**హోళగుంద, జూన్ 20, ప్రభాతవార్తః**



కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఎండి హళ్లి సర్పంచ్ సుధాకర్ అన్నారు ఈ సందర్భంగా మండల పరిధిలోని గ్రామంలో మండల పరిషత్ పాఠశాల లో చదువుతున్నటువంటి విద్యార్థినీ విద్యార్థులకు సర్పంచ్ సుధాకర్ అధ్యక్షతన పాఠశాల ఉపాధ్యాయుడు సిద్దన ఆధ్వర్యంలో ప్రభుత్వం అందిస్తున్న విద్యార్థి విద్యార్థులకు బ్యాగులను మరియు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం పేద విద్యార్థులకు మంచి నాణ్యమైన విద్య అందించడంలో కూటమి ప్రభుత్వం తన వంతు బాధ్యతగాకృషి చేస్తుందని కొనియాడారు. గత ప్రభుత్వం బొమ్మల పిచ్చితో పాఠశాలలో మధ్యన భోజన పథకం లో ప్రభుత్వ పేరు కాకుండా తమ సొంత పేర్లను ఉంచుకుందని కూటమి ప్రభుత్వం దేశంలో బ్రిటీష్ ప్రభుత్వ కాలంలోనే పేదలకు శరణార్థులకు ఆకలి తీర్చిన అన్నపూర్ణ దేవి గాచెప్పుకుంటున్నటువంటి ఆంధ్ర మాతృమూర్తి శ్రీ డొక్కా సీతమ్మ పేరును పెట్టి పేద విద్యార్థులకు సన్నబియ్యం తోనే మధ్యాహ్న భోజన పథకంలో ఏర్పాటు చేయడం జరిగిందని. అదేవిధంగా పాఠశాల విద్యార్థుల బ్యాగుల మీద భారతదేశ రాష్ట్రపతిగా ఉపరాష్ట్రపతిగా సేవలు అందించిన విద్యావేత్త విద్యాసంస్కరణ కర్త శ్రీ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ గారి పేరు మీద పంపిణీ చేయడం కూటమి ప్రభుత్వం కు భారత దేశ మహోన్నత వ్యక్తుల మీద ఉన్నటువంటి ఆధార అభిమానమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ హుళగుంద మండలం తెలుగు యువత నాయకులు కురువ నాగరాజు పాఠశాల ఎస్ఎంసి కమిటీ వైస్ చైర్మన్ హరిజన సునీతమ్మ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు హరిజన దాసప్ప గారు మరియు తదితర గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

## నర్సాపురంలో గ్రామ తలారి అనారోగ్యంతో మృతి

**వెల్దుర్తి, జూన్20, ప్రభాతవార్త:**



మండలంలోని నర్సాపురం గ్రామంలో శుక్రవారం సాయంత్రం ఆ గ్రామ తలారి మద్దిలేటి(46) అనారోగ్యంతో మృతిచెందాడు. ఈ మరణవార్త విషయాన్ని గ్రామసేవకుల సంఘం మండల అధ్యక్షులు అయ్యస్వామి తెలిపారు. తలారి కుటుంబసభ్యులకు అయ్యస్వామితో పాటు ఆ సంఘం ఉపాధ్యక్షులు ఉస్మాన్‌బాష సంతాపం ప్రకటించారు.ప్రభుత్వం నుంచి అందే సహాయంపై అధికారులను కలిసి విన్నవించుకుంటామన్నారు.ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు.

## రోడ్డు నాణ్యను పరిశీలించిన సెంట్రల్ టీం అధికారులు

**రుద్రవరం, జూన్ 20, ప్రభాతవార్త:**



మండలంలోని చిలుకలూరు గ్రామ సమీపంలో ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన నిధులతో నిర్మించిన బిటి.రోడ్డు నాణ్యతను సెంట్రల్ టీం అధికారులు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు ప్రధానమంత్రి గ్రామసడక్ యోజన పథకం క్రింద శిరువెళ్ల నుంచి పేరూరు, ఎర్రగుడిదిన్నె, చిలుకలూరు మీదుగా చందలూరు వరకు సుమారు 13.90కిలోమీటర్ల పొడవునా రూ.7.38కోట్లతో నిర్మించిన రోడ్డు నాణ్యతను పరిశీలించారు. రోడ్డును తవ్వి, ఇసుక, కంకర, మట్టి అధికారులు సూచించిన విధంగా సమపాళ్లలో కలిపి నిర్మించారా, నాసిరకంగా నిర్మించారా అనేది తెలుసుకునేందుకు అక్కడికక్కడే తూకాలు, కొలతలు వేయించారు. వీటికి సంబంధించిన నివేదికను సంబంధిత శాఖ అధికారులకు పంపి రోడ్డు నిర్మించిన కాంట్రాక్టర్లకు బిల్లులు మంజూరయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని సెంట్రల్‌టీం అధికారులు తెలిపారు. వారి వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.

## పెంచిన పనిగంటల అమలును ఉపసంహరించుకోవాలి

**ఆలూరు రూరల్, జూన్ 20, ప్రభాతవార్త:**




కార్మికుల పనిగంటలను 8గంటల నుంచి 12గంటలకు పెంచిన తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలని ఎఐటియుసి, సిఐటియు నాయకులు ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు ఎఐటియుసి, సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం ఆలూరులో మండల రెవన్యూ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పనిగంటలు పెంచుతూ కేబినెట్‌లో తీర్మానం చేయడం దారుణమన్నారు. ప్రభుత్వం పనిగంటల పెంపును ఉపసంహరించుకునే వరకు కార్మికుల తరపున పోరాటం చేస్తామని నాయకులు తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు ఈరన్న, రాముడు, వలి, రామక్రిష్ణ, శేఖర్, వినోద్, సిద్దలింగ, పాల్గొన్నారు.

## మద్యం విక్రేతపై కేసు నమోదు

– 79 మద్యం బాటిళ్లు స్వాధీనం

**పాములపాడు రూరల్, జూన్ 20, ప్రభాతవార్తః**



పాములపాడు మండలం బానకచర్ల గ్రామానికి చెందిన శివుడు గురువారం రాత్రి గ్రామంలో మద్యం విక్రయిస్తుండగా పాములపాడు ఎస్ఐ అతని వద్ద నుండి 79 మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకొని ఆతనిపై కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ సురేష్‌బాబు తెలిపారు. ఆయన మాటాడుతూ రాబడిన సమాచారం మేరకు శివుడి దగ్గర నుండి 79 మద్యం క్వాటర్ బాటిల్స్ స్వాధీనం చేసుకొని కేసు నమోదుచేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. గ్రామాల్లో ఏవరైనా మద్యం బాటిళ్లు విక్రయిస్తే అక్రమ మద్యం విక్రయాలు కఠిన చర్యలుంటాయని తెలిపారు. ఈకార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ రమణ, అల్లా బకాష్ పాల్గొన్నారు.

## కొలిమిగుండ్లలో ఘనంగా రెవిన్యూ డే కార్యక్రమం



**కొలిమిగుండ్ల, జూన్ 20, ప్రభాతవార్తః** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం రెవిన్యూ డే సందర్భంగా మండల టిడిపి నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో తహశీల్దార్ ఎం శ్రీనివాసులు, డిప్యూటి తహశీల్దార్ సాయి విశ్వతేజ, మండల సర్వేర్ సరిత, రెవిన్యూ సిబ్బంది,వివిధ గ్రామాల నుండి వచ్చిన పెద్దలు, నాయకులు రెవిన్యూ అధికారులను సన్మానించారు. ఈకార్యక్రమంలో మండల టిడిపి ప్రచార కార్యదర్శి శివరామిరెడ్డి, టివి రాముడు, విఆర్వోలు ప్రసాద్‌రెడ్డి, నారాయణరెడ్డి, పాల్గొన్నారు.

## కులాంతర ప్రేమ కొన ఊపిరితో ప్రేమికుడు

**(మొదటి పేజీ తరువాయి ) :** విషపూరితమైన ద్రవం త్రాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడి నేడు కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న వైనం పలుకూరు గ్రామంలో చోటుచేసుకుంది. బనగానపల్లె నియోజవకర్గం పలుకూరు గ్రామంలో నాపరాతిగనులు అధికంగా ఉండటంతో అక్కడ కూలీలు కూడ అధికంగా ఉన్నారు. ఈ నాపరాతి గనుల్లోకి వెళ్లే యువతీ యువకులు ఒకరినొకరు ఆరాధించుకోవడం పరిపాటి అయినట్లు తెలుస్తుంది. ఈ పరంపరలో గ్రామానికి చెందిన దళితకులస్తుడైన బాలమద్దయ్య కుమారుడు ప్రేమకుమార్ అనే యువకుడు అదే గ్రామంలో ఉండే వడ్డె సామాజికవర్గానికి చెందిన యువతి ప్రేమలో పడ్డాడు. వీరు గత నాలుగు సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నారు. గత శనివారం వీరిద్దరు కలిసి పరారయ్యారు. అయితే అగ్రకులానికి చెందిన వ్యక్తులు వీరిని గమనించి దళితుడి ఇంటిపై దాడి చేయడానికి యత్నించారు. దీంతో దళితులంతా తిరుగుబాటు చేయగా మా అమ్మాయిని మాకు అప్పగించాలని మీకు ఎలాంటి హానీ చెయ్యబోమని ఒప్పందం చేసుకున్నట్లు సమాచారం. దీంతో దళిత ప్రేమకుమార్ తండ్రి బాలమద్దయ్య ఒక గంటలోపు మీ అమ్మాయిని మీకు అప్పగిస్తామని చెప్పి ఇచ్చిన మాట ప్రకారం యువతిని కుటుంబీకులకు అప్పగించినట్లు తెలుస్తుంది. అయితే దళితుడు మన యువతిని ప్రేమించడం ఏమిటని ఎలాగైనా అతనిని ఒత్తిడి చేసి ఆత్మహత్య చేసుకునే విధంగా చెయ్యాలనే తలంపుతో అక్రమకేసు నమోదు చేయించినట్లు ప్రేమకుమార్ తండ్రి బాలమద్దయ్య వాపోయారు. ఈ సందర్భంగా బాలమద్దయ్య మాట్లాడుతూ వారు కోరిన విధంగా వారి అమ్మాయిని వారికి అప్పగించామని, జీర్ణించుకోలేక తన కుమారుడు చోరీ చేసి బంగారు ఎత్తుకెళ్లారని, కత్తితో దాడిచేశారని పోలీస్‌స్టేషన్లో అక్రమంగా కేసు నమోదు చేయించారని వాపోయారు. వారి అక్రమకేసుకు తోడుగా పోలీసులు నిత్యం తమ ఇంటివద్దకు వచ్చి వేధించడం మొదలు పెట్టారని, వారు వెళ్లిన పిదప యువతి బంధువులు వడ్డెశంకర్, వడ్డెశ్రీను, వడ్డెసాలయ్య,వరుణ్, మధులు వేధింపులు చేస్తున్నారని వాపోయారు. పోలీసులు, యువతి బంధువుల ఒత్తిడి తట్టుకోలేక తన కుమారుడు విషపూరిత ద్రావణం తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్నట్లు విలేకరుల ముందు వాపోయారు. విషపూరిత ద్రావణం తాగిన పిదప నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని, అక్కడ చికిత్సకు అవసరమైన పరికరాలు లేకపోవడంతో ప్రైవేటు ఆసుపత్రికి తరలించి వైద్యం చేయిస్తున్నామన్నారు. ప్రస్తుతం తన కుమారుడు యమపాశం అంచుల్లో ఉన్నారని రోధించారు. అధునాతన సాంకేతికపరిజ్ఞానం ఊహించని రీతిలో పెరిగినా కులం, మతం అంటూ ఇంకా పాతకాలపు పద్ధతులు యువకుడి ప్రాణం మీదికి తెచ్చాయి. మారుతున్న కాలంతో పాటు అందరు మారాల్సి ఉంది. జరిగిన విషయాన్ని ప్రక్కన బెట్టి రక్షకభటులు కూడ అత్యుత్సాహం చూపి ప్రేమవ్యవహారాన్ని చోరీ కేసుగా చిత్రీకరించి అగ్రవర్ణాల వారికి అండగా నిలవడం అనేక విమర్శలకు దారితీస్తున్నది.

## ప్రజా పరిపాలనలో రెవెన్యూశాఖ కీలకం...

– తహసీల్దర్ రామాంజనేయులు



**దేవనకొండ, జూన్20, ప్రభాతవార్త;** ప్రజా పరిపాలనలో రెవెన్యూశాఖ కీలకమని తహసీల్దర్ రామాంజనేయులు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా రెవెన్యూ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటీష్ పాలనకు ముందే మనదేశంలో రెవెన్యూ వ్యవస్థ ఉండేదని, ఆనాటి నుంచి నేటివరకు ప్రజా పరిపాలనలో రెవెన్యూశాఖ అత్యంత కీలకంగా పనిచేస్తోందన్నారు. సమాజంలో ఏ సంక్షోభం ఎదురైనా తొలుత రెవెన్యూశాఖ స్పందించి పనిచేస్తోందన్నారు. రెవెన్యూ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీటీ శశికళ, రెవెన్యూ అధికారులు విజయభాస్కర్, మల్లికార్జున, ఆనంద్‌కుమార్, సుంకన్న, దాదావలి, రాజన్న, సాలోమి, సర్వేయర్లు అశ్వత్తామ, వెంకటేష్, షఫీ, పద్మ, రేషన్ డీలర్లు, గ్రామసేవకులు పాల్గొన్నారు.

## యోగా ద్వారా సంపూర్ణ ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం పెరుగుతుంది

**కొత్తపల్లె, జూన్ 20, ప్రభాతవార్తః**

యోగా ద్వారా సంపూర్ణ ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం పెరుగుతుందని గోకవరం జడ్పీహైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సుబ్బారాయుడు, ఇంచార్జీ వెంకటస్వామి విద్యార్థులకు సూచించారు. ఈనెల 21న ప్రపంచ యోగా దినోత్సవం పురస్కరించుకొని గోకవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల చేత యోగాసనాలు చేయించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యం కోసం యోగాసనాలు చేయాలన్నారు. విద్యార్థి దశ నుంచే యోగాసనాలు అలవర్చుకుంటే భవిష్యత్తులో ఉన్నతస్థాయికి ఎదుగుతారని తెలిపారు. యోగాతో శారీక ధృడత్వం, మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు కరిముల్లా, సురేంద్ర సింగ్, వెంకటాద్రి, విజయలక్ష్మి, ప్రముఖ అవాస్ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల నిత్యసేవలో రెవిన్యూశాఖ

**ఆళ్లగడ్డ, జూన్ 20, ప్రభాతవార్తః**



ప్రజలకు నిత్యం సేవలు అందించడంలో రెవిన్యూశాఖ ముందు వరుసలో ఉంటుందని ఆళ్లగడ్డ తహశీల్దార్ జ్యోతి రత్నకుమారి అన్నారు. శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో రెవిన్యూ దినోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి పనిలో విపత్తులు, ప్రమాదాలు జరిగినప్పుడు రెవిన్యూ శాఖ స్పందించి సేవలు అందించడానికి ఎల్లప్పుడు సిద్దంగా ఉంటుందన్నారు. అనంతరం రెవిన్యూశాఖలో విధులు నిర్వహించి రిటైర్డు అయిన సీనియర్ సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో డిటి రాజీవ్‌రెడ్డి, నర్సిరెడ్డి, జూనియర్ అసిస్టెంట్ స్వప్న, టిడిపి మండల కన్వీనర్ హరికుమార్‌రెడ్డి, గూబగుండం సర్పంచ్ ఉపేంద్ర, విఆర్వోలు ఓబులేసు, ఆంజనేయులు, సునీల్, కిశోర్, పరమేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శవ రాజకీయాలు మానుకోండి - ఎమ్మెల్యే గిత్త జయసూర్య

**జూపాడుబంగ్లా, జూన్ 20 ప్రభాతవార్త**



రాష్ట్రంలో శవ రాజకీయాలకు ఆధ్యుడు జగన్మోహన్‌రెడ్డి అని, గత ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పినప్పటికి అహంకారం తగ్గలేదని, ఇప్పటికైనా శవ రాజకీయాలు చేయడం మానుకోవాలని ఎమ్మెల్యే గిత్త జయసూర్య హితవు పలికారు. మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలోని వ్యవసాయ కార్యాలయ ఆవరణలో శుక్రవారం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారవేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఎమ్మెల్యే స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సాధారణ ఎన్నికల ఫలితాల కోసం బెట్టింగులు నిర్వహించి, బెట్టింగుల ద్వారా అపులపాల్డై అప ్రలిచ్చిన వారంతా ఒత్తిడి చేయడంతో ఓ వ్యక్తి చనిపోతే అతని విగ్రహం ప్రారంభానికి వెళ్లిన జగన్మోహన్‌రెడ్డి ఒక రాజకీయ నాయకుడేనని విమర్శించారు. గతంలో వైసిపి అధికారంలో ఉన్నపుడు జరిగిన అరాచకాలు, అన్యాయాలు ఈ ప్రభుత్వంలో జరగవని అలా జరుగుతాయని ఊహించుకోవడం వైసిపి నాయకుల భ్రమేనని, తప్పు చేసిన ఎంత పెద్ద వారైనా చట్టం ముందు సమానమేనన్నారు. భూ రీసర్వే ద్వారా భూసమస్యలు పరిష్కారమవుతున్నాయన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలలో ఒక్కొక్కటి అమలు చేయడం జరుగుతుందన్నారు. వైసిపి ప్రభుత్వ హాయంలో పెండింగ్‌లో వున్న వింతతు పెన్షన్లు మంజూరు చేయడం జరిగిందనా ్నరు. పిజిఆర్‌ఎస్‌లో వచ్చిన ఫిర్యాదులు పరిష్కారమైతేనే ఫోన్ కాల ్‌లో రెండు నొక్కాలని అర్జీదారులకు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఎమ్మెల్యే సమక్షంలో రెవెన్యూ దినోత ్సవాన్ని రెవెన్యూ అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ శాఖలన్నిటిలో రెవెన్యూశాఖ తల్లిలాంటిదన్నారు. భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడడం,పేదలకు వ్యవసాయ భూమి, ఇళ్ల స్థలాలు పంపిణీ, సామాన్యుల జననం నుంచి మరణం వరకు కావాల్సిన ధ్రువపత్రాలు మంజూరు చేయడమే కాక ఇతర శాఖల సమన్వయంతో సామాన్యుల సేవలో నిరంత పనిచేసే శాఖ రెవెన్యూశాఖ అన్నారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ చంద్రశేఖర నాయక్, ఎంపిడిఓ గోపిక ృష్ణ, ఏఓ క ృష్ణారెడ్డి, డిప్యూటీ తహాశీల్దార్లు సత్యదీప్, నాగన్న, ఐసిడిఎస్ అదనపు సిడిపిఓ మంగవల్లి, యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్ల యాదవ్, మాజీ ఎంపిపి మందడి వెంకట రమణారెడ్డి, డిసిసి చైర్మెన్ కట్టా పరమేశ్వరరెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జ్ గిరీశ్వరరెడ్డి,సర్పంచులు మోటు బాలయ్య, బాలమద్దిలేట్టి, టిడిపి నాయకులు గుండ్రెడ్డి మోహన్‌రెడ్డి, రమణారెడ్డి ,జంగాల పెద్దన్న, వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రాజారెడ్డిని కలిసిన ఉపాధ్యాయ బృందం



**బనగానపల్లె రూరల్ (జూన్ 20) ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని మంగళవారం పేటలో గల బాలుర జిల్లా పరిషత్ హై స్కూల్ కు చెందిన ఉపాధ్యాయ బృందం ఉమ్మడి కర్నూలు జిల్లాల మాజీ టెలికామ్ అడ్వైజరీ మెంబెర్, అరుణ భారతి సాహితీ సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు, బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల జరిగిన ఉపాధ్యాయ బదిలీల్లో భాగంగా జిల్లా పరిషత్ పాఠశాలకు హెచ్ఎం తో పాటు పలువురు ఉపాధ్యాయులు నూతనంగా బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి తో పాటు ఉపాధ్యాయ బృందం బీసీ రాజారెడ్డిని కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా బీసీ రాజారెడ్డి నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఉపాధ్యాయ బృందానికి అభినందనలు తెలిపారు. విద్యార్థిని, విద్యార్థులకు మంచి క్రమశిక్షణతో కూడిన విద్యను బోధించాలని సూచించారు. పదవ తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయ బృందం కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. జిల్లా పరిషత్ హై స్కూల్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తెలపాలని వాటిని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయడంతో పాటు పాఠశాల అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తామని చెప్పారు.

## పీఎం సూర్య ఘర్ ఉచిత విద్యుత్ పథకం వల్ల అనేక లాభాలు

**బనగానపల్లె రూరల్ (జూన్ 20) ప్రభాతవార్త:**

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీఎం సూర్య ఘర్ ఉచిత విద్యుత్ పథకం ని ప్రజలు ఉపయోగించుకోవాలని పట్టణ విద్యుత్ ఏఈ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణంలో విరివిరిగా ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా పట్టణ విద్యుత్ ఏఈ శ్రీనివాసులు మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి కార్యాలయంలో పిఎం సూర్య ఘర్ ఉచిత విద్యుత్ పథకం ఇంటిపై సౌర శక్తి ప్యానల్ ఇంటికి అమర్చుకోవడం వలన కలిగే ఉపయోగాలు గురించి వివరించారు. ఈ మేరకు మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల అంది పుచ్చుకొని లబ్ది పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారి షబ్బీర్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించాలి

**: విజయ విట్టల ప్రైవేట్ స్కూల్ తనిఖీ**



**చిప్పగిరి, జూన్, 20, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం విధించే నియమ నిబంధనలు కచ్చితంగా పాటించాలని చిప్పగిరి మండలం విద్యాధికారి సావిత్రి పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం మండల కేంద్రమైన చిప్పగిరి లో విజయ విటల ప్రైవేటు స్కూలు అకస్మికతనికి చేసి రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈఓ సావిత్రి మాట్లాడుతూ నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రతి ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు యోగా కార్యక్రమాన్ని కచ్చితంగా నిర్వహించాలన్నారు. మధ్యాహ్నం నుండి సెలవు ప్రకటించుకోవచ్చని తెలియజేశారు. అనంతరం విజయ విటల ప్రైవేటు స్కూలు రికార్డులను తనిఖీ చేసి, నియమ నిబంధనల ప్రకారం, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం, టాయిలెట్స్, త్రాగునీరు, ప్లే గ్రౌండ్, తో పాటు అన్ని వసతులు ఉండడంతో ఎంఈఓ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ చంద్రమోహన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహా దేవుని మాన్యాలు వేలం



**కొలిమిగుండ్ల, జూన్ 20, ప్రభాతవార్తః**

కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ భూములను శుక్రవారం ఈఓ వీరయ్య, గ్రామపెద్దల ఆధ్వర్యంలో వేలం పాటలు నిర్వహించారు. 3.71 సెంట్ల భూమిని రూ.24 వేలకు వేలంపాట పాడి టి వెంకటేశ్వర్లు దక్కించుకున్నారు. 2.85 సెంట్ల భూమిని రూ.15 వేలకు మహేశ్వర్‌రెడ్డి దక్కించుకున్నారు. 5.05 ఎకరాల భూమిని రూ.1500లకు దక్కించుకున్నారు. 7.21 ఎకరాల భూమిని రూ.14 వేలకు శరత్‌కుమార్‌రెడ్డి దక్కించుకున్నారు. 2.90 సెంట్ల భూమిని రూ.4 వేలకు పేరం సూర్యానారాయణరెడ్డి దక్కించుకున్నారు. 3.00 ఎకరాల భూమిని రూ.4,500లకు నీలకంఠేశ్వర్‌రెడ్డి దక్కించుకున్నారు. ఈకార్య క్రమంలో గ్రామపెద్దలు, రైతులు పేరం సత్యనారాయణరెడ్డి, పేరం సూర్యనారాయణరెడ్డి, మాజీ ఎంపీటిసి శేఖర్, బందోబస్తుగా ఎస్ఐ గోపాల్, ఏఎస్ఐ నాయక్, హెడ్‌కానిస్టేబుల్ కొండారెడ్డి బందోబస్తు నిర్వహించారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**– ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్**

**ఆలూరు, జూన్20, ప్రభాతవార్త;** ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఆ సమస్యలను ఆయాశాఖల అధికారులకు రెఫర్ చేశారు. ఈ సందర్భంగా టీడీపీ ఇన్‌చార్జి మాట్లాడుతూ ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా అర్జీల రూపంలో తనకు తెలియజేస్తే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తుందని, ప్రజా సమస్యల పరిష్కార దిశగా ముందుకెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



# పొగాకు రైతులను ఆదుకోండి



**– కలెక్టర్‌కు విజ్ఞప్తిచేసిన బొజ్జాదశరథరామిరెడ్డి**

**నంద్యాల, జూన్ 20, ప్రభాతవార్త ప్రతినిధి**

పొగాకు కొనుగోలు చేపట్టి రైతులవద్ద ఉన్న పొగాకు కొనుగోలు చేయకపోతే రైతులపరిస్థితి దీనంగా మారుతుందని, ప్రభుత్వం స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ నందా ్యల జిల్లా కలెక్టర్ జి.రాజకుమారికి రాయలసీమసాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జాదశరథరామిరెడ్డి విజ ్ఞప్తి చేశారు. శుక్రవారం నంద్యాల జిల్లాలోని పలు మండలాలకు చెందిన పొగాకు ఉత ్పత్తి రైతులతో కలెక్ట ర్‌ను కలిసి పొగాకు రైతులను కష్టాలను, ఇబ్బందులను బొజ్జా కలెక్టర్‌కు వివరించారు. రైతుల వద్ద ఉన్న పొగాకును తక్షణమే కొనుగోలు చేయించడం ద్వారా కాని ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను ఆదుకునే విషయంలో కలెక్టర్ చొరవచూపాలని దశరథరామిరెడ్డి విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ స్పందిస్తూ ప్రభుత్వానికి తెలియజేయడంతో పాటు పొగాకు కంపెనీ వారితో సంప్రదించి రైతులను ఆదుకుంటామని తెలిపారు. జిల్లా వ్యవసాయాధికారితో నివేదికలు తెప్పించుకుని ఉన్నతాధికారులకు పంపిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు వైయన్.రెడ్డి, ఏర్వరామచంద్రారెడ్డి, పొగాకు ఉత్పత్తిదారుల సంఘం నాయకులు అమరేంద్రారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, చిన్నగోకారి, వెంకటసుబ్బయ్య, మధుగోపాల్, క్రిష్ణమహేశ్వరరెడ్డి, శ్రీనివాసులు, వివిధమండలాల రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# యోగా సాధన ద్వారా మానసిక ప్రశాంతత

**– రిజిస్ట్రార్ డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు**

**కర్నూలు విద్య, జూన్ 20, ప్రభాతవార్తః**




ఎన్నిపనులు ఉన్నా కొంత సమయం యోగా సాధనకు కేటాయించడం ద్వారా మానసిక ప్రశాంతత ఏర్పడి మనిషి దైనందిన జీవితంలో మార్పు వస్తుందని క్లస్టర్ యూనివర్శిటి రిజిస్ట్రార్ డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శుక్రవారం క్లస్టర్ యూనివర్శిటి సిల్వర్‌జూబ్లి డిగ్రీ కళాశాలలో యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశ ప్రజలకు యోగా సాధన వల్ల ఉపయోగాలు యోగా సాధన చేయడం ద్వారా మనిషి శరీరంలోఎటువంటి మార్పులు వస్తాయో తెలియజేసేందుకే ఈకార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయని తెలిపారు. యోగా భారత దేశంలోనే పుట్టిందని ప్రపంచానికి ప్రధాని మోడీ తెలియజేప్పారన్నారు. గ్రామాల్లో ఉన్న ప్రజలు కూడ యోగా అంటే ఏమిటో తెలియాలనే ఉద్దేశంతో మే 21 నుండి జూన్ 21 వరకు దాదాపు నెలరోజులుగా అన్ని ప్రభుత్వ శాఖల్లో ప్రభుత్వం యోగా చేయిస్తుందన్నారు. నేడు జరిగే 11వ అంతర్జాతీయ యోగా దినోత ్సవంలో అందరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సిల్వర్ జూబ్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.జి శ్రీనివాస్, ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఇంతిరాశాంతి, కెవిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.కె వెంకటరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ప్రసాద్‌రెడ్డి, డా.జి రంగారెడ్డి, డా.హేమంత్, డా.సత్యనారాయణ, క్లస్టర్ యూనివర్శిటి ఎగ్జామినేషన్ డీన్ డా.నాగరాజు శెట్టి తదితరులు పాల్గొన్నారు.

# దళితులపై కుట్ర పన్నుతున్న.. ఆదోని వైసిపి పార్టీ

**ఆదోని జూన్ 20 ప్రభాతవార్త :**



దళితులపై గుట్ట పన్నుతున్న ఆదోని వైసిపి పార్టీ అని కూటమి దళిత నాయకులు తోవి నాగార్జున.మాదిరే వీరేష్ పులి రాజులు అన్నారు శుక్రవారం పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఎన్డీఏ కూటమి దళిత నాయకులు ఆధ్వర్యంలో మీడియా సమావేశంలో నిర్వహించారు ఈ సందర్భంగా బిజెపి ఆదోని పట్టణ సెంట్రల్ అధ్యక్షులు తోవి నాగార్జున టిడిపి నాయకులు మదిరె వీరేష్ జనసేన మండల నాయకులు పులిరాజు వారు మాట్లాడుతూ.. దళితులపై దళిత సంఘాలపై కుట్రలు పన్నుతున్న వైసీపీలో ఉండబడే దళితులు చేస్తున్నటువంటి కుట్రగా భావిస్తున్నాం. గతంలో వైసిపి ప్రభుత్వం అధికారం లో ఉన్నప్పుడు ఎన్నో అరాచకాలు అన్యాయాలు దళితులను ఊచకోత కోసి చంపినటువంటి పరిస్థితులు ఉన్నాయి ఒక దళిత వ్యక్తిని చంపి డోర్ డెలివరీ చేసినటువంటి అరాచకాలను మనమంతా చూసాం మరి అప్పుడు వైసీపీలో ఉండబడేటువంటి దళితులు ఎందుకు ప్రశ్నించలేకపోయారో సమాధానం చెప్పాలి. ఈరోజు ఆదోని శాసనసభ్యులు డాక్టర్ పార్థసారధి గారు బహిరంగంగా దళిత సంఘాల ప్రజలకు క్షమాపణ చెప్పడం జరిగింది. అలాగే తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు గుడిసే కృష్ణమ్మ కూడా క్షమాపణ చెప్పడం జరిగింది చేసిన చిన్న తప్పుకి మా ఎమ్మెల్యే చేత గుడిసె కృష్ణమ్మ చేత క్షమాపణ చెప్పించడం జరిగింది. మరి వైసిపి అధికారంలో ఉన్నప్పుడు ఎన్నో అరాచకాలు జరిగినప్పుడు వైసీపీలో ఉండబడేటువంటి వైసీపీ దళితులు ఎందుకు ఆ రోజుల్లో ప్రశ్నించలేకపోయారు.కాబట్టి మీరు చేసేటువంటి కుట్రలు కుతంత్రాలు నా దళిత నాయకులు ప్రజలు ఎవరు నమ్మేటువంటి పరిస్థితి లేదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అదేవిధంగా నా దళితుల్ని నా అనగారిన వర్గాల ప్రజలను కించపరిచిన అవమానపరిచిన మొట్ట మొదటిగా కూటమిలో ఉండబడేటువంటి దళితులు ప్రశ్నిస్తామని చెప్పి కూడా ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం అలాగే ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు డాక్టర్ రాజు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ని నోటికొచ్చినట్లు మాట్లాడి దళిత సమాజాన్ని మాదిగలను అవమానపరిచిన జక్కం జానయ్యను వెంటనే శిక్షించాలి ఆయన వెంటనే దళిత జాతికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేయడం జరిగింది. అలాగే ఈరోజు ఆదోనిలో దళిత సంఘాలు అందరూ ఐక్యమత్యంగా చేపట్టినటువంటి ర్యాలీని మేము గౌరవంగా అభినందిస్తున్నాం ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు ఎంఆర్పిఎస్ దళితు లందరూ కూడా పాల్గొనడం జరిగింది

## రోజు యోగాతో సంపూర్ణ ఆరోగ్యం..

**: యోగ దినోత్సవంలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలి**

**: నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు పిలుపు**

**కర్నూలు జూన్ 20, ప్రభాతవార్తః**



శుక్రవారం ప్రతిరోజు యోగా ఆసనాలు వేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంగా ఉండొచ్చని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అన్నారు. శుక్రవారం ఆయన ఖానా ఖజానా వద్ద స్ట్రీట్ యోగలో పాల్గొని ఆసనాలు చేశారు. అదేవిధంగా స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని మెప్మా ఆర్పిలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. మానవుడి ఆరోగ్యానికి సంబంధించి యోగ మన దేశ వారసత్వమని, దీనిని ప్రజలు క్రమం తప్పకుండా ప్రతిరోజు ఆసనాలు వేయడం ద్వారా ఆరోగ్యంగా ఉండొచ్చని తెలిపారు. గడిచిన నెల రోజులుగా యోగ మాసోత్సవంలో భాగంగా అనేక చైతన్యపరమైన కార్యక్రమాలను నిర్వహించామని, ప్రతి సచివాలయ పరిధిలో ఉచిత యోగ ఆసనాల శిక్షణ ఇచ్చామన్నారు. 2.50 లక్షలకు పైగా ప్రజలు యోగ శిక్షణకు నమోదు చేసుకోగా, మూడు దశల్లో మూడు రోజులపాటు ఉచిత శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని అవుట్ డోర్ స్టేడియంలో 5 వేల మందితో యోగ డే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే ప్రతి సచివాలయాల పరిధిలో యోగ డే నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. నగరంలోని అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని, ఆదిశగా అధికారులు, సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో మేనేజర్ చిన్న రాముడు, మెప్మా పీడీ వెంకట నాగశివలీల, యోగభ్యాసకులు అవినాష్, లలిత కళా సమితి అధ్యక్షుడు పత్తి ఓబులయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను

**: పంపిణీ చేసిన ఎన్ఎండి.ఫిరోజ్**




**నంద్యాల, జూన్ 20, ప్రభాతవార్త ప్రతినిధి**

ముఖ్యమంత్రి సహాయనిధి క్రింద మంజూరైన రూ.1.19లక్షల విలువగల చెక్కులను శుక్రవారం నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో(మంత్రి ఫరూక్ కార్యాలయం) జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి.ఫిరోజ్ బాధితులకు అందజేశారు. నంద్యాల మండలం పెద్దకొట్టాల గ్రామానికి చెందిన ఇద్దరు లబ్దిదారులు పసుపులసాయికుమారి రూ.51,962, భూమా రామక్రిష్ణారెడ్డికు రూ.67,566 విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎండి.ఫిరోజ్ మాట్లాడుతూ ప్రమాదాలు, అనారోగ్య కారణాల వచ్చే సమస్యలపై జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దకొట్టాల గ్రామ టిడిపి సీనియర్ నాయకులు ప్రేమ్‌నాథ్‌రెడ్డి, టిడిపి యువనాయకులు రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం డా కె.జె. గోవింద రెడ్డి

**కర్నూల్ హాస్పిటల్ జూన్ 20 ప్రభాతవార్త :**

అన్నా క్రీడలను అభ్యసించేవారు సంపూర్ణ ఆరోగ్యాన్ని కలిగి ఉంటారని డాక్టర్ కేజీ గోవిందరెడ్డి అన్నారు. జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఒలంపిక్ డే రన్ సందర్భంగా శుక్రవారం స్టేడియంలో జరిగిన అంతర్ పాఠశాలల తైక్వాండో సాఫ్ట్ బాల్ చెస్ పోటీలను ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు ఇలాంటి క్రీడా పోటీలలో పాల్గొనడం ద్వారా వారిలో దాగివున్న ప్రతిభ ఆధారంగా ఉన్నత స్థాయి పోటీల్లో పాల్గొన్నందుకు వీలుంటుందని ఆయన తెలియజేశారు. విద్యతో పాటు క్రీడల్లో రాణించే వారికి మంచి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి జి. శ్రీనివాసులు, నిర్వహణ కార్యదర్శి సునీల్ కుమార్, ఒలింపిక్ క్రీడల కన్వీనర్ రుద్రా రెడ్డి, ఈశ్వర్ నాయుడు రాష్ట్ర యోగ సంఘం కార్యదర్శి అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## యోగాను ప్రధాని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు

**– బిజెపి నంద్యాల జిల్లా అధ్యక్షులు అభిరుచిమధు**



**నంద్యాల, జూన్ 20, ప్రభాతవార్త ప్రతినిధి**

భారత రాష్ట్రపతి నరేంద్రమోడీ యోగాను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచిమధు అన్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాని ్ని పురస్కరించుకుని శాంతినికేతన్ స్కూ్ల్ ఆవరణంలో శుక్రవారం యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామక్రిష్ణ విద్యాసంస్థల అధినేత జి.రామక్రిష్ణారెడ్డి, శాంతనికేతన్ విద్యాసంస్థల అధినేత సుధాకర్, యోగా కన్వీనర్ నిమ్మకాయల సుధాకర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అభిరుచిమధు మాట్లాడుతూ యోగ అనేది వయసుకు సంబంధం లేకుండ ప్రతి ఒక్క మనిషికి ఆరోగ్యాన్ని ఇస్తుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బిజెపి నాయకులు తూముశివారెడ్డి, పట్టణ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, రమణ, ఎర్రమలబాలముని, చింతనాగేశ్వరరావు, గుర్రాలచిన్నయ్య, తదితర భారతీయ జనతాపార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ సిఐఐ సదస్సులో పాల్గొన్న మంత్రి బిసి

**నంద్యాల, జూన్ 20, ప్రభాతవార్త ప్రతినిధి**




విశాఖలో భారత పరిశ్రమల సమాఖ్య(సిఐఐ) ఆధ్వర్యంలో పోర్టులు, లాజిస్టిక్స్‌పై నిర్వ హించిన సదస్సులో రాష్ట్ర రోడ్లుభవనాలు, పెట్టుబడులు మౌలిక సదుపాయాలశాఖ మంత్రి బిసి.జనార్దనరెడ్డి పాల్గొ న్నారు. ద ఈస్ట్‌కోస్ట్ లాజిస్టిక్స్ కేపిటల్ ఆఫ్ ఇండియా-ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్(భారత లాజిస్టిక్స్ కేపిటల్‌గా తూర్పు కోస్తా తీరప్రాంతం-ఆంధ్రప్రదేశ్ నిర్మాణం)పేరిట విశాఖలోని నోవాటెల్‌లో నిర్వహించిన సిఐఐ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభోపన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, సిఐఐ ప్రతినిధులు, మారిటైమ్‌బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించండి

**కొలిమిగుండ్ల, జూన్ 20, ప్రభాతవార్తః**

కొలిమిగుండ్ల మండలంలోని ఏఐటియుసి మండల సెక్రటరీ మహేష్ ఆధ్వర్యంలో శుక్రవారం సిఐ రమేష్‌బాబు ఆటోయూనియన్ నాయకులకు, డ్రైవర్లకు అందరికి సచనలుచేస్తు ట్రాఫిక్ నియమాలు పాటిసు ్తు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండి డ్రంక్ అండ్ డ్రైవింగ్ చేయకుండా యూనియన్ లీడర్లకు, కార్మికులకు సూచనలు చేస్తున్న లైసెన్స్ కలిగి డ్రంక్ అండ్ చేయకుండా ఆటోల్లో ప్రయాణికులను ఎక్కించుకొని వారి గమ్యస్థానాలకు చేర్చాలని తొందరపాటు తనంతో ప్రమాదాల బారినపడకుండా ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వారి గమ ్యస్థానాలకు చేర్చాలని ట్రాఫిక్ నియమాలు

